క్లుప్తంగా

9న 'పెసా' గ్రామసభ

మంగపేట: మండలంలోని వాడగూడెంలో ఈ నెల 9న పెసా గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భద్రు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాడగూడెం పంచాయతీ పరిధిలో 3వ నంబర్ ఇసుక క్వారీ నిర్వహణకు రిజిస్టర్ లేబర్ సొసైటీని గుర్తించేందుకు పెసా గ్రామ సభ నిర్వహించాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు


పందిరి ఏర్పాటులో పాల్గొన్న గ్రామస్తులు

మంగపేట: మండంలోని చెరుపల్లి(కొత్తపేట)లో బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు చిట్టోజు రామాచారి, గాదె నరేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని ఆలయాల్లో మంగళతోరణాల అలంకరణ, పచ్చని పందిర్లు ఏర్పాటు, గ్రామ పొలిమేరల్లో తోరణాలు కట్టుట కార్యక్రమాలను నిర్వహించారు. కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం


హోమం నిర్వహిస్తున్న ఆలయ పూజారి

మంగపేట: మండలంలోని బోరునర్సాపురం శ్రీ సంతోషిమాత, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ పూజలు ఆలయ కమిటీ ధర్మకర్త మల్లాది వసంతకుమారి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు ఆలయంలో నవగ్రహ ఆరాదన, నవగ్రహ సహిత లక్ష్మీగణపతి హోమం పూజలను ఆలయ పూజారులు మదు, సంతోష్‌శర్మ, వేద మంత్రోచ్చరన నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దారెల్లితల్లి జాతర


దారెల్లితల్లిని తీసుకువస్తున్న పూజారులు

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామంలో దారెల్లి తల్లి జాతరలోను గురువారం నిర్వహించారు. జాతరలో భాగంగా పూజారులు దారెల్లి తల్లి, పెద్ద దేవరలను గ్రామంలోని సమీప గుట్టల నుంచి గుడికి తీసుకువచ్చారు. అమ్మవార్లను తీసుకువచ్చే సమయంలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలల (భూపాలపల్లి)లో 2025 – 26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్‌టీడీఎస్, బీజెడ్‌సీ, ఎంజెడ్‌సీ, బీకాం (సీఏ), బీకాం(బీఏ)కోర్సుల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.

సాగు పనుల్లో రైతన్న బిజీ

- ముందస్తుగా కురిసిన వర్షాలు
- దుక్కులు సిద్ధం చేస్తున్న రైతులు


ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు

వాజేడు: మండలంలో రైతులు వానాకాలం సాగు పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలో పలు మార్లు చిరు జల్లులు చోటు చేసుకోవడంతో పాటు తుపాను మూలంగా వర్షాలు పడుతున్నాయి. దీంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు. పొలాలను దున్నడంతో పాటు మిర్చి చేలను ప్లవ్ వేసి కలియదున్నుతున్నారు. మరి కొందరు రైతులు దుక్కి సిద్ధం చేసి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. పంటలను ముందస్తుగానే సాగు చేయాలనే సంకల్పంతో రైతులు పనులు చేస్తున్నారు. రైతులకు విక్రయించడాని సహకార సంఘంలో పలు రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉంచారు. అలాగే విత్తన దుకాణదారులు మిర్చి విత్తనాలను సిద్ధంగా ఉంచారు. రైతులు చాలా మంది ఇప్పటికే కొనుగోలు చేయగా గత ఏడాది నష్టపోయిన రైతులు విత్తనాలను ఎలా కొనుగోలు చేయాలో అర్థం కాకా అయోమయంలో పడ్డారు. మండలంలో కొందరు రైతులు ఇప్పటికే వరి నార్లు పోసేందుకు సిద్ధమయ్యారు. వ్యవసాయ బోర్ల కింద ఇప్పడికే నారు మడులను దున్ని సిద్ధం చేశారు.

కరేదపై మొగ్గు..

నాటు కూలి రేట్లు భారీగా పెరిగిన కోణంలో రైతులు కరేద(విత్తనాలను చల్లె పద్ధతి) సాగును చేస్తున్నారు. వరి నాటు వేసిన పంట కంటే కరేద ద్వారా దిగుబడి ఎక్కువగా వస్తుండటంతో అటు వైపు ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ సంవత్సరం కరేద సాగు ఎక్కువ ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే పొలాలకు, చేలకు సేంద్రీయ ఎరువును తోలి కలియ దున్నుతున్నారు.

సహాయక చర్యలకు సన్నద్ధంగా ఉండాలి

- మండల ప్రత్యేకాధికారి సిద్దార్థరెడ్డి


మాట్లాడుతున్న సిద్దార్థ రెడ్డి

మంగపేట: వర్షాకాలం సమీపిస్తుండటంతో భారీ వర్షాలు, గోదావరి వరదల కారణంగా మండలంలోని వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో ప్రజలకు తగిన సహాయచర్యలు చేపట్టేందుకు ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేకధికారులు సన్నద్ధంగా ఉండాలని మండల స్పెసలాఫీసర్ సిద్దార్థ రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ భద్రు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరద ముంపు ప్రాంతాల్లో వరదల సమయంలో తక్షణం చేపట్టే సహాయ చర్యలతో పాటు వరదల అనంతరం తీసుకోవల్సిన జాగ్రత్త చర్యలు సకాలంలో నిర్వహించేందుకుగాను ఆయా గ్రామాల్లో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి ఒక్కో గ్రామానికి ఇద్దరు చొప్పున వలంటీర్లు (ఎంపీడబ్ల్యూఓ)లను నియమించినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ సాదుల ప్రభాకర్, ట్రైనీ ఎస్సై శ్రీకాంత్, పీఆర్ఏఈ నిహిత్, ఇరిగేషన్ ఏఈ వలీమ్ మహ్మద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు


రోడ్డుకు మరమ్మతు చేయిస్తున్న ఎస్సై తాజొద్దీన్

ఏటూరునాగారం: మండలంలోని ఎక్కెల గ్రామానికి 163 జాతీయ రహదారి నుంచి వెళ్లే దారిలో రోడ్డు అధ్వానంగా మారింది. వాహనదారులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సీఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం ఎక్కెల రోడ్డుకు మరమ్మతులు చేసినట్లు ఎస్సై తాజొద్దీన్ తెలిపారు.

ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: మండల కేంద్రం పరిధిలోని ఓడవాడకు చెందిన పెద్ది మాంతయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు అందజేసిన రూ.5వేలు ఆర్థిక సాయాన్ని పార్టీ నాయకులు గురువారం అందజేశారు. తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, గండెపల్లి నర్సయ్య, ఖలీల్, చిప్ప నాగరాజు, ముస్తాఫా, శరత్, ఎల్లయ్య, రాఖి, యశ్వంత్ ఉన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు


వాజేడు: దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్


వాజేడు: చెరుకూరులో..

వాజేడు: రెవెన్యూ సదస్సు మూడో రోజు మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాస్, చెరుకూరులో డీటీ సత్యనారాయణ, ఆర్ఐ కుమార స్వామి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల నుంచి సర్వే నంబర్ల పొరపాట్లు, భూమి తగ్గడం, వారసత్వ భూ హక్కు తదితర సమస్యలపై వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

చిట్యాల: మండల ప్రజలు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షేక్ ఇమామ్ బాబా కోరారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను భూ భారతిలో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. చిట్యాలలో 126 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది సినియర్ అసిస్టెంట్ మోబినోద్దీన్, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని చిన్నతూండ్ల, శాత్రాజ్‌పల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ గ్రామసభల్లో వివిధ భూ సమస్యలపై రైతుల నుంచి 148 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. చిన్నతూండ్లలో 51, శాత్రాజ్‌పల్లిలో 97 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఏఎస్ఓ శివ, సిబ్బంది పాల్గొన్నారు.


కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడేపాకలో..

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి, కమలపూర్ గ్రామాల్లో గురువారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తుల స్వీకరణ సదస్సులు నిర్వహించారు. నేరేడుపల్లి సదస్సులో తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ సదస్సులో మండల రెవెన్యూ అధికారులు రామస్వామి, విజయ్‌కుమార్, రాజు, రాజ్యలక్ష్మి, శివ తదితర అధికారులు పాల్గొన్నారు.

రేగొండ(కొత్తపల్లిగోరి): భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ నూతన చట్టాన్ని తీసుకొచ్చిందని డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ రజాక్ అన్నారు. గురువారం కొత్తపల్లిగోరి మండలంలోని చిన్నకోడేపాక గ్రామంలోని రైతువేదికలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 855 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది నేత వెంకటేష్, పకిడే రాజయ్య, మధు పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి


వాజేడు: రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ రాహిల్


వెంకటాపురం(కె)లో..

- పేరూరు వైద్యాధికారి రాహిల్

వాజేడు: జ్వరాలపై పతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పేరూరు వైద్యాధికారి రాహిల్ అన్నారు. మండల పరిధిలోని ములుకనపల్లి, రేగులపాడు గ్రామాల్లో గురువారం మలేరియా జ్వరాలపై పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. ఛతీస్‌గఢ్ రాష్ట్రం నుంచి ప్రజలు ఎక్కువగా చెరుకూరు సమీప గ్రామాలకు వచ్చి వెళ్తున్న క్రమంలో మలేరియా జ్వరాల తీవ్రత ఏమైనా ఉన్నదా అనే కోణంలో ఈ వైద్య పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం మలేరియా జ్వరాలు లేవన్నారు. ఎలాంటి జ్వరం వచ్చినా వెంటనే ప్రభుత్వ వైద్య శాలకు వచ్చి పరీక్షలను చేయించుకొవాలని సూచించారు. ఆయన వెంట జయంత్ లాల్, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

బెస్తగూడెంలో వైద్యశిబిరం

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామంలో గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 28 మంది రోగులను పరీక్షించి మందులను అందించారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను వినియోగించవద్దని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, ఆశిశ్, మనోహర్, పవన్, యాకలక్ష్మి, రామలక్ష్మి తదితరులు ఉన్నారు.


ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: మండలం పరిధిలోని దొడ్ల కొత్తూరు గొత్తికోయగూడెంలో గురువారం కొండాయి వైద్యాధికారి ప్రణీత్‌కుమార్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గూడెంలో సిబ్బందితో కలిసి జ్వరం సర్వేను చేపట్టి అనారోగ్యంగా ఉన్నవారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా 38 మందికి మందులు అందజేశారు. చెలిమల నీటి తాగే క్రమంలో నీటిని కాచి చల్లార్చిన తర్వాతనే తాగాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్‌రావు, ఏఎన్ఎం సమ్మక్క, ఆశ కార్యకర్తలు భాగ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

బక్రీద్ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- సీఐ నాగార్జునరావు


కాటారం: మాట్లాడుతున్న సీఐ నాగార్జునరావు

కాటారం: బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ నాగార్జునరావు అన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ముస్లిం మతపెద్దలు, బీజేపీ నాయకులతో గురువారం సీఐ సమావేశం నిర్వహించారు. ఎలాంటి గొడవలు, అశాంతికి తావు ఇవ్వకుండా పండగను సంతోషంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మ్యాక అభినవ్, బీజేపీ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: ఈనెల 7న నిర్వహించే బక్రీద్ పండుగను ముస్లింలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సెకండ్ ఎస్సై ఈశ్వరయ్య కోరారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముస్లింలు పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో హిందూ ముస్లింలు కలిసి మెలసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ.రాజీమహ్మద్, మజీద్ కమిటీ సభ్యులు సలీం, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

వాజేడు: మండల పరిధిలోని కోయవీరాపుర, గుమ్మడిదొడ్డి గ్రామాల్లో గురువారం గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. కోయ వీరాపురం గ్రామంలో గుడుంబా ఉన్నట్లు సమాచారం రావడంతో ఏఎస్సై యాకూఫ్ పాషా, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, వెంకన్నలతో కలిసి సోదాలు చేసినట్లు తెలిపారు. ఈ సోదాల్లో సోడె రాజ్‌కుమార్ వద్ద 12 లీటర్లు, అదే విధగా గుమ్మడిదొడ్డిలో తనిఖీలు చేయగా నాంపెల్లి వెంకటమ్మ దగ్గర 15 లీటర్ల గుడుంబా లభించినట్లు వెల్లడించారు. గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి


వాజేడు: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు


వెంకటాపురం(కె): ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


పస్రాలో మొక్క నాటుతున్న బీజేపీ నాయకులు

వాజేడు: ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చి దిద్దుదామని వాజేడు తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై రాజ్ కుమార్, ఎంపీడీఓ విజయ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం బొగత జలపాతం వద్ద కేంద్ర మంత్రిత్వశాఖ ఐఅండ్‌బీ జాయింట్ సెక్రెటరీతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజ్ కుమార్ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత నాయుడు వాటికి సంబంధించిన పోస్టర్లను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరనాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకానికి దూరంగా ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బొగత జలపాతం వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు.


వాజేడు: బొగత వద్ద పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

గోవిందరావుపేట: పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. మండల పరిధిలోని పస్రాలో బీజేపీ మండల అధ్యక్షుడు మార్క సతీశ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పస్రా పీహెచ్‌సీలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలరాం హాజరై మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడాలంటే ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త సురేందర్, స్వరూప, రవీంద్ర చారి, ఏనుగు రవీందర్ రెడ్డి, మెరుగు సత్యనారయణ, సాంబశివరెడ్డి, బాబురావు, అశోక్ పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం, పర్యావరనాన్ని కాపాడుదాం అంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో అటవీశాఖ సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ దేవా, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఏరియా ఇన్‌చార్జ్ జీఎం కవీంద్ర అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏరియా జీఎం కార్యాలయంలో బుధవారం పర్యావరణ ప్రతిజ్ఞ చేపట్టినారు. జీఎం కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బందితో కలిసి ఇన్‌చార్జ్ జీఎం పండ్ల మొక్కలను నాటారు. ఆయా కార్యక్రమంల్లో అధికారులు జ్యోతి, ఎర్రన్న, రవికుమార్, మారుతి, సురేఖ, ప్రదీప్, సైలెంద్రకుమార్ పాల్గొన్నారు.

కాళేశ్వరం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహదేవపూర్ అటవీశాఖ ఆధ్వర్యంలో, రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం గ్రామాల్లో బైక్ ర్యాలీ చేశారు. మహదేవపూర్, కాళేశ్వరం ప్రాంతాలలో ప్లాస్టిక్ తొలగింపు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మహదేవ్‌పూర్ రేంజర్ ఆర్.రవితో పాటు తదితరులు ఉన్నారు.

గ్రంథాలయం ప్రారంభమెప్పుడో?

నిర్మాణం పూర్తయినా
నిరుపయోగంగా భవనం
- ఇరుకు గదిలోనే సేవలు
- ఇబ్బందులు పడుతున్న పాఠకులు



నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయ భవనం

మల్హర్: ప్రజల కోసమని రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన గ్రంథాలయ నూతన భవనం ప్రారంభానికి నోచుకోక అలంకారప్రాయంగా మారుతుంది. మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనం పనులు పూర్తి చేసుకోని 4 నెలలు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోవడం లేదు. గ్రంథాలయ భవన నిర్మాణం కోసం ఏఎఫ్‌డీడబ్ల్యూ నిధులు ద్వారా ప్రభుత్వం రూ.25 లక్షల నిధులను మంజూరు చేసింది. 2024 సంవత్సరం మార్చి నెలలో పనులకు శంకుస్థాపన చేసి 9 నెలల కాలంలో పనులు పూర్తి చేశారు.

ఇరుకు గదిలోనే గ్రంథాలయ సేవలు

1989 సంవత్సరం నుంచి తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలోని ఓ ఇరుకు గదిలోనే ఏళ్లుగా గ్రంథాలయం సేవలు కొనసాగుతున్నాయి. దీంతో నిరుద్యోగులు, విద్యార్థులు, పాఠకులు ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. ఈ భవనంలో పట్టుమని పది మంది వస్తే కూర్చోలేరు. ఇక్కడికి వచ్చిన పాఠకులు స్థలం లేక గ్రామ పంచాయతీ ఆవరణలో ఆరుబైట కూర్చోని చదువుకోవాల్సి పరిస్థితి. నూతన భవనం సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకరావాలని స్థానికులు కోరుతున్నారు.


పాత గ్రామ పంచాయతీలోని గ్రంథాలయం

అందుబాటులోకి తీసుకురావాలి



గ్రంథాలయం నూతన భవనం అందుబాటులోకి వస్తే పోటీ పరీక్షల్లో వివిధ పుస్తాకాలు చదువుకోవాడానికి తమకు ఇబ్బంది తీరుతాయి. ప్రస్తుతం భవనం ఇరుక గదిలో ఉండటంతో నూస్ పేర్లు, పుస్తాకాలు చదువాలంటే ఆరు బయట కూర్చుంటున్నాం. నిర్మించిన భవనాన్ని త్వరగా అందుబాటులోకి తీసుక వచ్చి, అన్ని రకాల పుస్తాకాలు అందుబాటులో ఉంచాలి.

– రాజేందర్, తాడిచర్ల, మల్హర్

ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తాం..



నూతన గ్రంథాలయ భవనం పనులు పూర్తయ్యాయి. 35 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతుంది. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి నూతనం భవనం ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తాం.

– ప్రభాకర్, గ్రంథాలయం ఇన్‌చార్జ్, తాడిచర్ల, మల్హర్

వాహనం ఢీకొని పాడిగేదె మృతి


రోడ్డుపై మృతి చెందిన పాడిగేదె

ఏటూరునాగారం: మండలంలోని 163 జాతీయ రహదారిపై మండల కేంద్రానికి చెందిన పంజాల కృష్ణకు చెందిన పాడిగేదెను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పాడిగేదె విలువ రూ. 80వేలు ఉంటుందని సదరు రైతు కృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసుకొని తనకు న్యాయం చేయాలని రైతు అధికారులను కోరారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ములుగు :
9705748198
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. గణేష్ బాబు (S.R) : 9490002099, 7997958188
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944